పాలకుడి దౌర్జన్యాల భయానికి దుఆ

«اللَّهُمَّ رَبَّ السَّمَاوَاتِ السَّبْعِ وَرَبَّ الْعَرْشِ الْعَظِيمِ كُنْ لِي جَارًا مِنْ فُلَانِ بْنِ فُلَانٍ وَأَحْزَابِهِ مِنْ خَلَائِقِكَ أَنْ يَفْرُطَ عَلَيَّ أَحَدٌ مِنْهُمْ أَوْ يَطْغَى، عَزَّ جَارُكَ وَجَلَّ ثَنَاؤُكَ وَلَا إِلَهَ إِلَّا أَنْتَ»

అనువాదం:

"ఓ అల్లాహ్, సప్తాకాశాల ప్రభువా, మహోన్నత ఆర్ష్ సింహాసనానికి ప్రభువా, ఫలానా వారి కుమారుడు ఫలానా వాడి నుంచి నాకు శరణు ప్రసాదించు. నీ సృష్టిలోని వాడి వర్గం నుంచి, వారిలో ఎవరైనా నా పట్ల దౌర్జన్యం, దుర్మార్గం చేయకుండా శరణు. నీ శరణు చాలా బలమైనది, నీ స్తోత్రం చాలా గొప్పది. నీవు తప్ప మరొక సత్యమైన ఆరాధ్యుడు లేడు." (అల్ అదబుల్ మఫ్రదుల్ బుఖారీ)

«اللَّهُ أَكْبَرُ، اللَّهُ أَعَزُّ مِنْ خَلْقِهِ جَمِيعًا، اللَّهُ أَعَزُّ مِمَّا أَخَافُ وَأَحْذَرُ، أَعُوذُ بِاللَّهِ الَّذِي لَا إِلَهَ إِلَّا هُوَ الْمُمْسِكُ السَّمَاوَاتِ السَّبْعِ أَنْ يَقَعْنَ عَلَى الْأَرْضِ إِلَّا بِإِذْنِهِ، مِنْ شَرِّ عَبْدِكَ فُلَانٍ وَجُنُودِهِ وَأَتْبَاعِهِ وَأَشْيَاعِهِ مِنَ الْجِنِّ وَالْإِنْسِ، اللَّهُمَّ كُنْ لِي جَارًا مِنْ شَرِّهِمْ، جَلَّ ثَنَاؤُكَ وَعَزَّ جَارُكَ وَتَبَارَكَ اسْمُكَ، وَلَا إِلَهَ غَيْرُكَ»

మూడుసార్లు చదవాలి.

అనువాదం:

"అల్లాహ్ అత్యున్నతుడు. అల్లాహ్ తన యావత్తు సృష్టితాలపై ప్రాబల్యం కలిగినవాడు. నేను భయపడే వాటికంటే అల్లాహ్ చాలా శక్తిమంతుడు. నేను అల్లాహ్ శరణు కోరుతున్నాను. ఆయన తప్ప నిజమైన ఆరాధ్యుడు ఎవడూ లేడు. ఆయన సప్తాకాశాలు భూమిపై పడకుండా ఆపి ఉంచాడు. కాని ఆయన అనుమతితో అవి పడిపోవచ్చు. ఓ అల్లాహ్ నీ ఫలానా దాసుడి దుర్మార్గం నుంచి, వాడి సేనల దుర్మార్గం నుంచి, అతడి అనుచరులు, అతడి తోటివారి నుంచి నీ శరణు కోరుతున్నాను. ఓ అల్లాహ్ వారి దుర్మార్గం నుంచి మీరు నాకు శరణు ప్రసాదించండి. నీ స్తోత్రం మహోన్నతమైనది. నీ శరణు చాలా బలమైనది. నీ పేరు సౌభాగ్యప్రదమైనది. నీవు తప్ప మరో నిజమైన ఆరాధ్యుడు లేడు." (అల్ అదబుల్ మఫ్రదుల్ బుఖారీ)

* * *

www.uzairiahi.com